## కాంగ్రెస్ రావద్దు.. ధరణి పోవద్దు..



కాజీపేట : ధరణిని రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. కాంగ్రెస్ పాలనలో రైతులు భూముల విషయంలో అధికారుల చుట్టూ తిరుగుతూ ఎంత గోస పడ్డరో అందరికీ తెలుసు. ఎవరెవరి భూములు ఎవరి పేరు పైకి మారుతాయో తెలియకుండే. సీఎం కేసీఆర్ వచ్చి ధరణిని ఏర్పాటు చేయడంతో అలాంటి ఇబ్బందులు లేవు. ఏండ్ల తరబడి పరిష్కారం కాని భూ సమస్యలు కొలిక్కి వచ్చి పట్టా పాస్ పుస్తకాలు అందాయి. ధరణితో భూ లొల్లిలు లేకుండా పోయాయి. అలాంటి దాన్ని తొలగిస్తామంటున్న కాంగ్రెస్‌ను రైతులు ఎట్లా అధికారంలోకి తెస్తారు? కాంగ్రెస్ రావద్దు.. ధరణి పోవద్దు. అందరం బీఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నాం.

**- మహ్మద్ రఫీ, బొడగుట్ట, కాజీపేట**

## మళ్లీ ఆ గోస పడలేం



న్యూశాయంపేట : కాంగ్రెసోళ్లు రైతన్నలను తప్పు పట్టిస్తున్నారు. ఆ పార్టీ అధినేత రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటే చాలని మాట్లాడటం సరికాదు. 10 హెచ్‌పీ మోటర్లు వ్యవసాయానికి వాడుతరో లేదో కూడా తెలియని పరిస్థితి వారిది. గతంలోనే కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం చాలా గోసపడ్డం. అర్ధరాత్రి, అపరాత్రి వెళ్లి పొలానికి నీళ్లు పెట్టుకునేటోళ్లం. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో మా కష్టాలు తీరాయి. ఎప్పుడంటే అప్పుడు నీరు పెట్టుకుంటున్నాం. నీరు పుష్కలంగా ఉండడంతో మూడు పంటలు పండిస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో పడిన గోస మళ్లీ పడము. ఈ సారి కూడా కేసీఆరే సీఎం కావాలి.

**- వేల్పుల ప్రభాకర్, న్యూశాయంపేట**



# 28న ఓరుగల్లుకు సీఎం కేసీఆర్

- లక్ష మందితో భారీ బహిరంగ సభ
- కేఎంసీ మైదానంలో విస్తృత ఏర్పాట్లు
- పశ్చిమలో 50 వేల మెజార్టీతో గెలుస్తా..
- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- గులాబీ గూటికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబయ్య
- కండువా కప్పి ఆహ్వానించిన దాస్యం

హనుమకొండ, నవంబర్ 25 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 28న బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఓరుగల్లు నగరానికి వస్తున్నారని పశ్చిమ నియోజక వర్గం అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం రాక సందర్భంగా వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలు కలిపి కేఎంసీ మైదానంలో లక్ష మందితో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొన్ని రోజులుగా ప్రజాశీర్వాద యాత్రలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అలాగే, తను 50 వేల భారీ మెజార్టీతో గెలుస్తానని ధీమాను వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు ఉద్యమకారుడికి, ఉద్యమ ద్రోహికి మధ్య జరుగుతున్నాయన్నారు. పార్టీలకతీతంగా ప్రజలు తనను ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన కోరబోయిన సాంబయ్య

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోరబోయిన సాంబయ్య తిరిగి గులాబీ కుటుంబానికి రావడం చాలా సంతోషంగా ఉందని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. అతడితోపాటు లక్క రంజిత్, రవీందర్, మెట్టు నర్సింగరావు, రజిని, శశి తదితరులు పార్టీలో చేరగా వారికి వినయ్ భాస్కర్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కోరబోయిన సాంబయ్య మాట్లాడుతూ 2001 నుండి బీఆర్ఎస్‌తో అనుబంధం ఉందని, ఉద్యమ సమయంలోనూ అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నానని తెలిపారు.



కోరబోయిన సాంబయ్యకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాస్యం వినయ్ భాస్కర్

అనుకోని పరిస్థితుల్లో బీజేపీలో చేరినప్పటికీ అక్కడ అన్ని ఇబ్బందులే ఉన్నాయన్నారు. ఆ పార్టీలో బీసీలకు ప్రాధాన్యం లేదన్నారు. దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపు మేరకు తిరిగి పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎనికల ఇన్‌చార్జి మర్రి యాదవరెడ్డి, కన్వీనర్ జనార్దన్ గౌడ్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేశ్, మున్నూరు కాపు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, మాజీ కార్పొరేటర్ మర్రి జనార్దన్ పటేల్, కనుకుంట్ల రవికుమార్, పెరుకారి శ్రీధర్‌రావు, శాగర్ల శ్రీనువాస్ పాల్గొన్నారు.

**గౌడ కులస్తులకు అండగా ఉంటా**

గౌడ కులస్తులకు అండగా ఉంటానని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ బంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు, తెలంగాణ వచ్చిన తర్వాత గౌడల పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసన్నారు. గౌడ కులస్తులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి మద్దతు తెలపడం సంతోషకరంగా ఉందన్నారు. నీరా కేఫ్‌లను నియోజకవర్గంలో ప్రారంభించడానికి కృషి చేస్తానన్నారు. గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేశ్, శ్రీపతి గోపి గౌడ్, వెంకటేశ్వర్లు, గొడిశాల సూరజ్, విద్యాసాగర్, వేణుగోపాల్, చిర్ర రాజు, ముసి గుంపుల అంజయ్య, చిర్ర ఉపేందర్, కోలవినోద, ఏరుకొండ హైమావతి, గడ్డం రాజు, చిర్ర వెంకటస్వామి, పల్లె రాజు, కరుణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

**గాంధీనగర్‌లో ఆత్మీయ సమ్మేళనం**

57వ డివిజన్ గాంధీనగర్‌లో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చెరుకు వెంకటరాజిరెడ్డి ఆధ్వర్యంలో వినయ్ భాస్కర్ గెలుపు కోసం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వినయ్‌భాస్కర్ హాజరై తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నల్ల స్వరూపా రాణి సుధాకర్‌రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, నక్క లింగయ్య యాదవ్, మూగల కుమార్ యాదవ్, శాగర్ల శ్రీనివాస్, కమలాకర్‌రావు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

**మైనార్టీలకు అండగా బీఆర్ఎస్**

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ మైనార్టీలకు అండగా నిలిస్తున్నారని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో మహ్మద్ ఖుద్దూస్ అధ్యక్షతన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. అంతకు ముందు ఉదయం రాంనగర్‌లోని నిత్యా బ్యాంకెట్ హాల్‌లో ఇమామ్ మౌజ్‌లు విలేకరులతో మాట్లాడుతూ వినయ్ భాస్కర్‌కే తాము మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ మౌలానా యూసుఫ్ జాహీద్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ మర్రి యాదవ రెడ్డి, మైనారిటీ రాష్ట్ర నాయకులు ఇబ్రహీం, కల్పలత సూపర్ మార్కెట్ వైస్ చైర్మన్ షఫీ, మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, మత పెద్దలు అబ్దుల్ మజీద్, మౌలానా అయూబ్ కాశ్మీ, ఉమ్మడి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయీమొద్దీన్, నాయకులు ఖలీల్, సోనీ, జుబేర్, ఇస్మాయిల్, జమీలుద్దీన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాయిని రవి, రబ్బాని

## దాస్యం వినయ్‌భాస్కర్‌కు ఎలక్ట్రానిక్స్ ఎంప్లాయీస్ యూనియన్ మద్దతు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 25 : బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు ఎలక్ట్రానిక్స్ ఎంపాయీస్ యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు యూనియన్ అధ్యక్షుడు సాయిని రవి, ఉపాధ్యక్షుడు మహ్మద్ మషూక్ రబ్బానీ తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నగరంలోని ఎలక్ట్రానిక్స్ షాపుల్లో పనిచేస్తున్న వారితో సంఘాన్ని ఏర్పాటు చేయడంలో వినయ్‌భాస్కర్ ఎంతో కీలకపాత్ర పోషించారన్నారు. కార్మికుల పక్షాన హక్కులు సాధించడంలో ముందుండే వినయ్‌భాస్కర్‌కు అండగా ఉంటామన్నారు. సభ్యులు ప్రశాంత్, శ్రీకాంత్, కిశోర్, మాధవ్, కుమార్ పాల్గొన్నారు.

**బిల్డింగ్, పెయింటర్స్ యూనియన్ మద్దతు**

కాజీపేట : దాస్యం వినయ్‌భాస్కర్‌కు పటణ బిల్డింగ్, పెయింటర్స్ యూనియన్ ఏకగ్రీవంగా మద్దతును ప్రకటించినట్లు సంఘం పట్టణ అధ్యక్షుడు గబ్బెట ఎల్లేశ్ తెలిపారు. బాపూజీనగర్‌లోని గేత్సేమెన్ ప్రార్థన మందిరంలో జరిగిన యూనియన్ సమావేశంలో ఎల్లేశ్ మాట్లాడారు. కార్మికులకు ఆపద సమయంలో అండగా నిలిచిన వినయ్‌భాస్కర్‌ను గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేశ్, గబ్బెట శ్రీనివాస్, యూనియన్ ఉపాధ్యక్షుడు బొల్లె శ్రీను, దార రాజు, లక్ష్మణ్, సభ్యులు ఐలేశ్, శ్రీనివాస్, ప్రభాకర్, తిరుపతి, రాజ్‌కుమార్, భిక్షపతి, సురేశ్ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి

## వాగ్దేవి కాలేజీలో నేషనల్ ఫార్మసీ డే

నయీంనగర్, నవంబర్ 25 : హనుమకొండలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నేషనల్ ఫార్మసీ డే పురస్కరించుకుని వాగ్దేవి ఫార్మా-డీ డిపార్ట్మెంట్, ఎంజీఎం దవాఖాన అనుసంధానంతో ఆస్పైర్ క్లిని అకాడమీ ఆధ్వర్యంలో శనివారం ఎమెర్జింగ్ ట్రెండ్స్, చాలెంజెస్ అండ్ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఇన్ క్లినికల్ రీసెర్చ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఫార్మా-డీ విద్యార్థులు అంతర్జాతీయ, జాతీయ ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవడంలో ఈ వర్క్‌షాపు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల హెచ్‌వోడీలు బీఎస్ శరవణభవ, ఈ వెంకటేశ్వర్లు, జీ కమల్‌యాదవ్, బొల్లికుంట వాగ్దేవి ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్ ప్రవీణ్, సఫియా, మకరంద్, అగోహ జుబ్లీ అమరచి, వీ రశ్మిత, బీ చంద్రశేఖర్ రెడ్డి, బీ కృష్ణవేణి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కాలేజీ క్రీడల్లో లొల్లి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 25: ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జరుగుతున్న జిల్లాస్థాయి క్రీడల పోటీల్లో గొడవ జరిగింది. రెండురోజుల క్రీడా పోటీల్లో భాగంగా శనివారం జరిగిన కబడ్డీ పోటీల్లో విద్యార్థులు కుర్చీలతో కొట్టుకున్నారు. విద్యార్థుల కథనం ప్రకారం.. వరంగల్ పాలిటెక్నిక్-రాంపూర్ వీఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీల మధ్య కబడ్డీ సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో వీఎంఆర్ కాలేజీ జట్టుపై వరంగల్ పాలిటెక్నిక్ జట్టు ఒక పాయింట్‌తో గెలుపొందినట్లు రెఫరీ ప్రకటించారు. అయితే, రెఫరీ ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపిస్తూ వీఎంఆర్ క్రీడాకారులు ఆందోళన చేశారు. దీంతో ఇరు జట్ల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో తోపులాట జరుగగా ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ వెంటనే మట్టెవాడ పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఎస్సై విఠల్ చేరుకుని విద్యార్థులను పంపించడంతో గొడవ సద్దుమణిగింది.

## వినయ్ భాస్కర్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

హనుమకొండ చౌరస్తా/గిర్మాజీపేట, నవంబర్ 25 : పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ విజయాన్ని ఎవరూ ఆపలేరని ఆయన సతీమణి దాస్యం రేవతీభాస్కర్ అన్నారు. శనివారం 7వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారిని కాపాడుకుంటున్న వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, నల్ల స్వరూపారాణి, నాయకులు కుసుమ లక్ష్మీనారాయణ,

**ఇంటింటి ప్రచారంలో దాస్యం రేవతీ భాస్కర్**

ఇంఛార్జి శ్రీరాం కిరణ్‌కుమార్, వేణు, భరత్ పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ 29వ డివిజన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వాడిక నాగరాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అలాగే, డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, సీనియర్ నాయకులు, రాచర్ల రాము, గట్టు చందుగౌడ్, ఎండీ షఫీ, కొప్పుల సతీశ్, తాళ్లపెల్లి రమేశ్‌గౌడ్ వేర్వేరుగా ప్రచారం నిర్వహించారు.



హనుమకొండ చౌరస్తా : 7వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న దాస్యం రేవతి



గిర్మాజీపేట: ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వాడిక నాగరాజు

## ఇరు వర్గాల ఘర్షణలో చిన్నారికి గాయాలు

హనుమకొండ సిటీ, నవంబర్ 25 : వ్యక్తిగత కక్షలతో ఇరు వర్గాలు ఘర్షణ పడడంతో ఓ చిన్నారికి గాయాలైన సంఘటన హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రెండు వర్గాలకు మధ్య భూమి విషయంలో కొంత కాలంగా గొడవ జరుగుతోంది. ఈ క్రమంలోనే శనివారం రాత్రి యాదనగర్ క్రాస్‌లో ఒకరికొకరు తారసపడి ఆ వర్గాలకు చెందిన మహిళలు దాడి చేసుకున్నారు. ఈ క్రమంలో రెండు వర్గాలు రాళ్లు రువ్వుకోగా ఐదేళ్ల చిన్నారి తీవ్రంగా గాయపడింది. దీంతో ఆ చిన్నారి తల్లి నవ్య రోడ్డుపై బైఠాయించి, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేసింది. విషయం తెలుసుకున్న సీఐ కరుణాకర్ వెళ్లి ఆమెకు సర్ధిచెప్పి, పాపను దవాఖానకు తరలించారు. కాగా, చిన్నారిని కొట్టిన కుటుంబం వారంక్రితమే ఒక మహిళను గాయపరచగా ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితులు చెబుతున్నారు.